భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

25, మే 2026, సోమవారం

భారత్ సమాచార్

# మాటూరులో క్రికెట్ కిట్లు పంపిణీ



**భారత్ సమాచార్, నల్లగొండ జిల్లా:** వేసవి సెలవులలో పిల్లల దృష్టిని సెల్ ఫోన్ నుంచి మళ్లించి వారి మనస్సును ఆటలపై నిమగ్నం చేయడానికి దాతలు నల్లగొండ జిల్లాలో క్రికెట్ కిట్లు అందించారు. దాతలు రామావత్ రమేష్, ధానావత్ కిషన్ నిత్యం ఏదో ఒక దాతృత్వంలో పాలుపంచుకుంటూ గ్రామంలో రకరకాల సంక్షేమ కార్యక్రమాలకు చేయూతనిస్తూ వారు తమవంతు సహాయాన్ని గ్రామానికి అందజేస్తూ ఉంటారు. త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన రామావత్ రమేష్ తండ్రి బోడియా, ధానావత్ కిషన్ కలిసి మాటూరు గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులకు పలురకాల ఆటలకు చెందిన వస్తువులు, క్రికెట్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు రమేష్, కిషన్, ధానావత్ భాష్య నాయక్, ధానావత్ మహేష్ బాబు, ధానావత్ భీమా, ధానావత్ చీనా తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar